Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, జూలై 8, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అధికారిక బంగ్లా ఖాళీ చేయని మాజీ సిజెఐ

### పదవీ విరమణ చేసిన కొనసాగుతున్న జస్టిస్ డివై చంద్రచూడ్



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌ను వెంటనే అధికారిక నివాసం నుంచి ఖాళీ చేయించాలని సుప్రీంకోర్టు కేంద్రానికి తాఖీదు పంపించింది. ఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధికారిక నివాసం ఉంటుంది. ప్రస్తుత సిజెఐ ఈ నివాసంలో ఉండాలి. అయితే చంద్రచూడ్ ఇప్పుడు మాజీ సిజెఐ అయినప్పటికీ , ఇందులోనే కొనసాగడాన్ని సుప్రీంకోర్టు అధికారిక యంత్రాంగం తప్పుపట్టింది. ఆయన తనకు ఉండే నివాస గడువును మించి అక్కడనే ఉండటాన్ని తాము గుర్తించామని, ఖాళీ చేయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వ సంబంధిత విభాగంపైనే ఉందని రిజిస్ట్రార్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.



## గొర్రెలు.. బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

### తనకు కేటాయించిన శాఖలపై మంత్రి అసంతృప్తి

కరీంనగర్ జిల్లా: తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కింద ఇచ్చిన శాఖలపై శ్రీహరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన శాఖలన్నీ గందరగోళంగా ఉన్నాయి. ఇది అదృష్టమో, దురదృష్టమో తెల్వదు. పదేళ్లలో ఆగమైన శాఖలను నాకు ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయి. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి..? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి? అని వ్యాఖ్యానించారు.

# మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు

### వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చే బాధ్యత.. గెలిపించే పూచీ నాదే

### త్వరలోనే అసెంబ్లీ ఎన్నికల్లోనూ 33% మహిళా రిజర్వేషన్లు

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం: సీఎం

### మంత్రి కొండా సురేఖతో కలిసి వనమహోత్సవం ప్రారంభం

హైదరాబాద్: త్వరలోనే నియోజకవర్గాల పునర్విభజనతో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 153 అసెంబ్లీ సీట్లకుగాను 50 సీట్లు అంటే 33 శాతం మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యేలు అవుతారని చెప్పారు. 33 శాతం సీట్లకు ఇంకో 10 సీట్లు కలిపి మొత్తం 60 సీట్లను ఆడబిడ్డలకు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. మంచిపనులు చేసి పేరు తెచ్చుకొనే మహిళలను గుర్తించి ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడమే కాకుండా వారిని గెలిపించే పూచీ కూడా తనదేనన్నారు. సోమవారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుద్రాక్ష మొక్కను నాటడం ద్వారా వనమహోత్సం-2025 కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**ఇంటింటా రెండేసి మొక్కలు..**

తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని.. దీన్ని స్వాగతిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ కోవలోనే రాష్ట్రంలోని తల్లులంతా వారి పిల్లల పేరుతో ఇళ్ల ఆవరణలో రెండేసి మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలను

(మిగతా 2వ పేజీలో)





## 10న రాష్ట్ర మంత్రివర్గ భేటీ

హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 10న మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. విధానపరమైన అంశాలపై ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడానికి ప్రతి నెలా రెండు పర్యాయాలు మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ సమావేశాన్ని నిర్వహించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల

(మిగతా 2వ పేజీలో)



## అన్నదాతలపై కేంద్రం శీతకన్ను



## అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?.. సర్కార్‌పై బిజెపి చీఫ్ ఫైర్



## కెసిఆర్ కుటుంబంపై కాంగ్రెస్ కు ఎందుకంత ప్రేమ? బండి

# నెలాఖరులో కాళేశ్వరం నివేదిక



### ఇప్పటికే 115 మందిని విచారించిన కమిషన్ కమిషన్‌కు చేరిన నాటి మంత్రివర్గ నిర్ణయాలు

### అధికారులతో పాటు ఇప్పటికే హాజరైన మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు ఈటల, హరీష్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటుచేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికను దాదాపు సిద్ధం అయినట్లు తెలిసింది. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి కమిషన్ తన నివేదికను అందజేయనున్నట్లు అధికారవర్గాల సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సాంకేతిక తప్పిదాలు, నాణ్యతాలోపాలు, అవినీతిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ ఘోష్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ ఏర్పాటు అయిన తర్వాత సుదీర్ఘకాలంపాటు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అయితే ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలతో పాటు అప్పటి ప్రభుత్వంలో నిర్ణయాలకు బాధ్యులైన వారిని మొత్తంగా ఇప్పటి వరకు 115 మందిని విచారించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై

(మిగతా 2వ పేజీలో)

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?

### మేము అధికారంలో ఉన్నప్పుడు రేవంత్‌లా లేకి పనులు చేయలేదు



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం

రేవంత్ పాలనలో నీళ్లు ఆంధ్రాకు..నిధులు ఢిల్లీకి

హరీశ్‌రావు వ్యంగ్యాస్త్రాలు

కెటిఆర్, హరీశ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మెదక్ జిల్లాకుచెందిన పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## హైదరాబాద్‌కి చెందిన కుటుంబం సజీవ దహనం

రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు

కారులోనే నలుగురు మృతి

మృతులంతా హైదరాబాద్ నగరవాసులు



## నేడు తెరుచుకోనున్న

# శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు

### అధికార యంత్రాంగం సమాయత్తం

### 881 అడుగులకు చేరిన నీటి మట్టం

### ఆలమట్టి, నారాయణపూర్ గేట్లు బార్లా

నాగర్‌కర్నూల్ : కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మ బిరబిరా పరుగులు పెడుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిండడానికి మరో నాలుగు అడుగుల మేర అవసరం ఉండగా మంగళవారం మధ్యాహ్నానికి మరో రెండు అడుగుల మేర వరద నీరు చేరే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం నీటి మట్టం 881 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం పెరుగుతుండడం, ప్రస్తుతం ప్రాజెక్టులోకి

(మిగతా 2వ పేజీలో)



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
మంగళవారం,
జూలై 8, 2025

## 10న రాష్ట్ర మంత్రివర్గ భేటీ

శాశ్వత పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ సమర్పించిన తుది నివేదికపై మంత్రివర్గ సమావే శంలో ప్రభుత్వం చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. దీని ఆధారంగా బరాజ్‌ల పునరుద్ధరణకు తదుపరి కార్యాచరణను ప్రభుత్వం సిద్ధం చేయనుంది. ఈనెల 14 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీని ప్రభుత్వం ప్రారంభించనుంది. దీనిపై కూడా మంత్రివర్గం చర్చించి ఆమోదించనుంది. స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించనుంది. స్టాంపుల చట్ట సవరణ బిల్లును మంత్రివర్గం ఆమోదించనుంది.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..
## హైదరాబాద్‌కి చెందిన కుటుంబం సజీవ దహనం

కుత్బుల్లాపూర్: అమెరికాలోని డాలస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సజీవ దహనమయ్యారు. ఆదివారం రాంగ్ రూట్లో వచ్చిన ట్రక్కు కారును ఢీకొట్టింది. దీంతో కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి అందులో ప్రయాణిస్తున్న శ్రీ వెంకట్, తేజస్విని దంపతులతోపాటు కొడుకు సిద్ధార్థ, కూతురు మృద కాలిపోయారు. తిరుమలగిరికి చెందిన పశుపతినాథ్%-%గిరిజ దంపతుల కుమారుడు శ్రీ వెంకట్‌కు జీడిమెట్లకు చెందిన తేజస్వినితో 2013లో వివాహం జరిగింది. పశుపతినాథ్ కొంపల్లి ఎన్సీఎల్‌లో నివాసముంటున్నారు. ఉద్యోగ నిమిత్తం మూడేళ్ల క్రితం కుటుంబంతో సహా శ్రీ వెంకట్%-%తేజస్విని దంపతులు డాలస్‌కు వెళ్లారు. శ్రీ వెంకట్ సోదరి దీపిక అట్లాంటాలో ఉండగా, మూడు రోజుల క్రితం తల్లిదండ్రులతో కలిసి అక్కడకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న కారును ట్రక్కు ఢీకొట్టగా మంటలు చెలరేగి నలుగురూ అక్కడికక్కడే మృతి చెందారు. అయితే వీరితో పాటు ప్రయాణించాల్సిన శ్రీవెంకట్ తల్లిదండ్రులు విమానంలో డాలస్‌కు వచ్చారు. తమ కొడుకు ఇంటికి రాలేదంటూ ఆరా తీయగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

## నెలాఖరులో కాళేశ్వరం నివేదిక

కమిషన్ లోతుగా అధ్యయనం చేసింది. ఆతర్వాత సంబంధిత నిపుణులు, ప్రభుత్వ బాధ్యులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసి వారి వాంగ్మూలాలను రికార్డు చేసింది. విచారణ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు మంత్రి వర్గం ఆమోదం లేదన్న విమర్శలు వచ్చాయి. దీనిని నిర్ధారించుకునేందుకు ఇటీవల కమిషన్ మంత్రివర్గం నిర్ణయాల మినిట్స్‌ను కూడా తెప్పించుకుంది.

**అఫిడవిట్ల ఆధారంగా..**

ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి ముందుగా కమిషన్ అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన తన్నీరు హరీశ్‌రావులను కమిషన్ విచారించింది.

## అన్నదాతలపై కేంద్రం శీతకన్ను

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతాంగానికి మేలు చేసే విధంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఆయిల్ పామ్ సాగురైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రి నిర్ణయించారు. ఇందులో భాగంగా సోమవారం నలుగురు దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో మంత్రి తుమ్మల సంప్రదింపులు జరిపారు. ఆయిల్ పామ్ దిగుమతులపై ప్రస్తుత కస్టమ్స్ డ్యూటీని పెంచాలన్న అంశంపై వ్యవసాయశాఖ మంత్రుల మధ్య చర్చ జరిగింది. క్రూడ్ పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకాలను తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల దేశీయ మార్కెట్‌లో చౌకగా దిగుమతి ఆయిల్ లభిస్తోందని, దీనివల్ల ఆయిల్ పామ్ ఉత్పత్తి చేస్తున్న దేశీయ రైతులు తీవ్రంగా నష్టపోతునట్లు మంత్రి తుమ్మల దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు గణాంకాలతో వివరించారు. కేంద్ర నిర్ణయం వల్ల మిల్లర్లు, రిఫైనర్లు, రీటైల్ వ్యాపారులకు లాభాలు కలుగుతున్నప్పటికీ రైతులు మాత్రం నష్టాలకు లోనవుతున్నట్లు వెల్లడించారు. పామ్ అయిల్ దిగుమతి సుంకాల తగ్గింపు వల్ల జరుగుతున్న నష్టాలపై తొమ్మిది రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులకు మంత్రి తుమ్మల లేఖలు రాశారు. వారిలో ఆం ధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో పాటు ఈశా న్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మిజోరం, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు వ్యక్తిగతంగా ఆయన లేఖలు రాశారు. ఆయిల్ పామ్ దిగుమ తులపై కస్టమ్స్ డ్యూటీ పెంచాలన్న ఏకైన డిమాండ్‌తో కేంద్రాన్ని కలుసుకోవాలని, రైతుల పక్షాన అందరం గళం వినిపించాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌కు మినిమమ్ గ్యారంటీ ప్రైస్ (ఎంజిపి) రూ.25వేలుగా నిర్ణయిం చాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల తన లేఖలో ప్రస్తావించారు. గతంలో మాదిరిగా క్రూడ్ పామ్ ఆయిల్ పై దిగుబడి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రైతుల హక్కులు, వారి జీవనోపాధి రక్షణ, దేశీయ ఆయిల్ పామ్ పరిశ్రమ స్థిరత్వం కోసం రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేసి కేంద్రంపై ఒత్తిడి తెద్దామని ఆయన సూచించారు. అవసరమైతే దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో ప్రత్యక్షంగా సమావేశమై దిగుమతి విధానాల్లో మార్పులు చేసేందుకు కేంద్రాన్ని డిమాండ్ చేద్దామన్నారు.

## నేడు తెరుచుకోనున్న
## శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు

లక్షా 80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతూ ఉండడంతో ఉదయం వరకు రెండు లక్షల క్యూసెక్కులకు పైగా వరద ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం వరకు గేట్లను ఎత్తడానికి అధికారులు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భారీ నీటి పారుదల శాఖ మంత్రితో పాటు సాగునీటి శాఖ ఉన్నతాధికారులు తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంఎల్ఎలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఏపికి చెందిన సాగునీటి శాఖ అధికారులు తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం అందించినట్లు తెలిసింది. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాలలో నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. దీంతో పాటు 6 వేల క్యూసెక్కుల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆంధ్రప్రదేశ్ పవర్ హౌస్ నుంచి దిగువ నాగార్జున సాగర్‌కు 27 వేల క్యూసెక్కులు, తెలంగాణకు చెందిన పవర్ హౌస్ ద్వారా మరో 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కర్ణాటకలోని ఆలమట్టి నుంచి లక్షా 12 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో గేట్లను ఎత్తి లక్షా 15 వేల క్యూసెక్కులను దిగువ నారాయణపూర్‌కు వదులుతున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్‌కు లక్షా 15 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా 30 గేట్లు ఎత్తి దిగువ జూరాల వైపునకు లక్షా 12 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో పాటు కృష్ణా నది పరివాహక ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తుండడంతో వరద క్రమక్రమంగా పెరుగుతోంది.

# మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు

పిల్లల్లాగే సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది అటవీ శాఖ ఆధ్వర్యంలో 18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపడుతుందని.. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు.

**ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం..**

ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో జీవించేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులను అదానీ, అంబానీలు మాత్రమే ఏర్పాటు చేసేవారని.. కానీ తాము మూడేసి మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులను మహిళా స్వయం సేవా సంఘాలకు అప్పగిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని సీఎం వివరించారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు ఉండేచోట 3.5 ఎకరాల స్థలాన్ని మహిళా స్వయం సేవా సంఘాలకు కేటాయించి వారు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించామని చెప్పారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ. 21 వేల కోట్ల మేర రుణాలు అందించామని తెలిపారు.

**చెట్లు పెంచితేనే సకాలంలో వర్షాలు: మంత్రి కొండా సురేఖ**

చెట్లను కాపాడితే అవి మనల్ని కాలుష్యం నుంచి కాపాడతాయని, జీవవైవిధ్యాన్ని రక్షించుకోవడంలో దోహదపడతాయని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చెట్లను పెంచడం ద్వారానే వర్షాలు సకాలంలో కురుస్తాయని చెప్పారు. వనమహోత్సవం కార్యక్రమంలో 100 శాతం మొక్కలు నాటి వాటిని కాపాడేందుకు రాష్ట్రంలోని ప్రతిఒక్కరూ



కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అటవీశాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి కొండా సురేఖ తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా ఆదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, వీసీలు జానయ్య, రాజిరెడ్డి, ఉన్నతాదికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి అమలు చేయలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చిందని అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిఆర్ఎస్ అగ్రనేతలు కెటిఆర్, హరీశ్‌రావు సమక్షంలో మెదక్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కెటిఆర్, హరీశ్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్‌టిఆర్, చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కెసిఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదని విమర్శించారు. తాము ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టించలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కెటిఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సిఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని చెప్పారు. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటారా..? అని ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చిన కెసిఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం న్యాయమా..? అని అడిగారు. కెసిఆర్, బిఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ సిఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కెసిఆరే కారణమని అన్నారు. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేశారని, హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డాన్సులు కూడా చేశారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారని తెలిపారు. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, తెలంగాణకు కెసిఆర్ కంటే ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారని అన్నారు. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారని, తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు స్వభావం ఉంటుందని వ్యాఖ్యానించారు. మెదక్‌లో ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయని, వాటి సంగతి బిఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారని అన్నారు. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బిఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు తాను, హరీష్ రావు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హరీష్ రావు నాయకత్వంలో తిరిగి



జిల్లాలో బిఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుందని, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని పిలుపునిచ్చారు.

**రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి : హరీశ్‌రావు**

రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు,నిధులు ఢిల్లీకి వెళుతున్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా నదిలో 63 టిఎంసిల నీళ్లను చంద్రబాబుకు అప్పగించింది అబద్ధమా..? అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి దమ్ముంటే చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. గోదావరిలో లక్ష క్యూసిక్కుల నీళ్లు పొతుంది నిజం కాదా ? అని నిలదీశారు. నాట్లకు నాట్లకు మధ్య కెసిఆర్ రైతుబంధు ఇస్తే, రేవంత్‌రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారని విమర్శించారు. తల్లిదండ్రులను చూసుకోని ఉద్యోగులకు జీతాల్లో కోత పెట్టాలని రేవంత్ రెడ్డి అంటున్నారని, ఆరు గ్యారెంటీలు,420 హామీలు అమలు చేయని రేవంత్ రెడ్డికి ఏం కోత పెట్టాలో చెప్పాలని అడిగారు. రెండు పిల్లర్లు కుంగితే మేడిగడ్డను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర విషయం లేదని విమర్శించారు. నేడు రైతులకు యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మెదక్ అంటే కెసిఆర్‌కు చాలా ఇష్టం అని తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రం కావాలని ఎన్నో ఏళ్ల కల అని, ఆ కళను నిజం చేసింది కెసిఆర్ అని వ్యాఖ్యానించారు. మెదక్ రూపురేఖలు ఎంత అద్భుతంగా మారాయో అందరికీ తెలుసు అని పేర్కొన్నారు. మెదక్ జిల్లా పరిషత్ స్థానాన్ని గులాబీ జెండా గెలుస్తుందని, మెదక్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలవడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ మూడు జిల్లా పరిషత్ స్థానాలను గెలుస్తుందని, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయం అని పేర్కొన్నారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి మొదటి నుంచి అండగా ఉందని తెలిపారు.

## అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? : సర్కార్‌పై బిజెపి చీఫ్ ఫైర్

హైదరాబాద్ : పాతనగరంలోని సల్కం చెరువు భూమిలో మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమంగా నిర్మించిన కళాశాల భవనానికి హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఒక న్యాయం పేదలకు మరో న్యాయమా? అని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కళాశాల నిర్మించిన విషయం వాస్తవమేనని, అయితే అందులో పది వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమని ప్రభుత్వం చెప్పడం విస్మయం కలిగిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిథిలో వేలాది మంది పేదలు, చెరువు శిఖం భూములను పేద, మధ్య తరగతి ప్రజలు సంపాదించిందంతా పోసి ఖరీదు చేస్తే, వారి ఇండ్లను ఎందుకు కూల్చి వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ మార్క్ పాలన అని ఆయన ప్రశ్నించారు. చెరువు భూమిలో భవనాన్ని నిర్మించినందున వేరే భవనానికి కళాశాలను మార్చుకోవాలని సూచన ఎందుకు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదల విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు అక్బరుద్దీన్ అక్రమ భవనాన్ని కూల్చేందుకు రంగంలోకి ఎందుకు దిగడం లేదని ఆయన నిలదీశారు. అందరికీ ఒకే న్యాయం అందిస్తే అక్బరుద్దీన్‌కు చెందిన కళాశాల భవనాన్ని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ప్రభుత్వ భూములు కబ్జా చేసినా, అనుచరులు దాదాగిరి చేసినా, చివరకు విద్యుత్తు బిల్లులు చెల్లించకపోయినా, తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే తామే రంగంలోకి దిగి కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. మీడియా సంస్థలపై బిఆర్ఎస్ దాడులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని, ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు.

## కెసిఆర్ కుటుంబంపై కాంగ్రెస్ కు ఎందుకంత ప్రేమ? బండి

హైదరాబాద్: తెలంగాణ కోసం మాజీ సిఎం కెసిఆర్ కు ఎబిఎన్ ఆంధ్రజ్యోతి మద్దతు తెలిపిందని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. తన కొడుకు ఖరీదైన బట్టలు వేసుకుంటే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఓర్వలేకపోయారని అన్నారు. ఈ సందర్భంగా బండి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడి స్థాయి కంటే కెటిఆర్ ది తక్కువ స్థాయని చెప్పారు. కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకుంటే ఉద్యమాన్ని ఆంధ్రజ్యోతి నడిపిందని తెలియజేశారు. ఎబిఎన్ పై దాడిచేసి చూడు.. నీ బిఆర్ఎస్ ను ఏం చేస్తామో తెలుస్తుంది అని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని స్థాయిలో ఉందని, కెసిఆర్ కుటుంబంపై కాంగ్రెస్ కు ఎందుకంత ప్రేమ? అని కెసిఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదు? అని ప్రశ్నించారు. వాడు వీడు అని ఇష్టానుసారంగా మాట్లాడితే.. కెసిఆర్ కుటుంబం కార్లు కూడా తిరగనివ్వం అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు..తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబ ఆస్తులు ఎంత? అని నిలదీశారు. కెసిఆర్ కుటుంబానికి వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ధ్వజమెత్తారు. కెటిఆర్ కు అహంకారం తగ్గలేదు అని బండి సంజయ్ విమర్శలు గుప్పించారు.

## పహల్గామ్ ఘటన అత్యంత అమానుషం: బ్రిక్స్ సదస్సు

రియో డి జనీరో: పహల్గామ్ ఉగ్రదాడులను ఖండిస్తూ బ్రిక్స్ సదస్సు సంయుక్త తీర్మానం వెలువరించింది. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దాడి అత్యంత అమానుషం అనే ప్రధాని నరేంద్ర మోడీ స్పందనతో ఏకీభవిస్తూ బ్రిక్స్ దేశాల రెండు రోజుల సమావేశంలో ఈ తీర్మానం వెలువరించారు. ఉగ్రవాదం నిర్మూలన విషయంలో ఏ అంతర్జాతీయ సంస్థ అయినా , ప్రామాణిక రీతిలో వ్యవహరించాలి. ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు, డొంక తిరుగుళ్లు పనికిరావని పిలుపు నిచ్చారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, దీనికి ఏ దేశం ఏ రీతిలో సహకరించినా, అణువంత కూడా సహించరాదని తెలిపారు. బ్రిక్స్ వేదికగా భారతదేశం ఉగ్రవాద నిర్మూలనకు చేసిన ప్రతిపాదన సమర్థనీయం అని పేర్కొన్నారు. సీమాంతర ఉగ్రవాదం ఆటకట్టుకు, ఉగ్ర నిధుల చేరవేతకు కళ్లెం వేయాల్సి ఉందని సూచించారు. సముద్ర తీరపు నగరం రియో డి జనీరోలో బ్రిక్స్ దేశాల అగ్రనేతల సదస్సు జరిగింది. తరువాత మొదటిరోజు చర్చల అనంతరమే సమగ్ర తీర్మానం వెలువడింది. పలు అంతర్జాతీయ విషయాలను కూడా ఇందులో ప్రస్తావించారు. అమెరికా ఇటీవలి కాలంలో ఏకపక్షంగా టారీఫ్‌లు పెంచుతూ పోవడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరోక్షంగా ట్రంప్ నిర్ణయాలను తప్పుపట్టారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన సుంకాల విషయంలో ఇష్టారాజ్యం పరిస్థితిని దిగజారుస్తుందని తెలిపారు. ఇక ప్రపంచ స్థాయిలో తలెత్తుతున్న పలు సవాళ్ల నడుమ మరింత కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదం, పశ్చిమాసియాలో ఘర్షణలు ప్రత్యేకించి ఐరాస భద్రతా మండలిలో తీవ్రస్థాయి సంస్కరణల అవసరం గురించి తీర్మానంలో ప్రస్తావించారు. మండలి, బ్రెటన్‌వుడ్స్ సంస్థలలో కీలక మార్పులు అవసరం అని స్పష్టం చేశారు.

## ఈనెల 31న ఉప్పల్‌లో మహంకాళి బోనాలు

**దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు**
**ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లో మహంకాళి అమ్మవారి బోనాలు ఈ నెల 31న నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ప్రకటించారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ లో తొలిసారిగా మహంకాళి అమ్మవారి బోనాలను ఈ నెల 31న నిర్వహించాలని నిర్ణయించినట్టుగా తెలిపారు. బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చేస్తుందన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఈవో వీరేశం, కమిటీ ప్రతినిధులు మాశెట్టి రాఘవేందర్,గుమిడెల్లి కృష్ణ,అలుగుళ్ల అనిల్ కుమార్,మేనంపల్లి ఆండాళ్లు,దేవాలయ అర్చకులు నవీన్ కుమార్ శర్మ,బికుమళ్ల అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,మేనంపల్లి శ్రీశైలం,నరేష్ ముదిరాజ్ ,తలారీ నర్సింగ్,తలారీ వెంకటేష్,గుమిడేలి రాజు వివిధ కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**పటేల్ గూడ పరిధిలో కోటి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

అమీన్పూర్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వివక్షతో తెలంగాణలో యూరియా కొరత.!

**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి**



వాయిస్ టుడే న్యూస్, జూలై 07 మేడిపల్లి : కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా మన రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఏప్రిల్ మే జూన్ నెలలకు గాను కేంద్రం ఐదు లక్షల టన్నులు ఏరియా కేటాయించగా అందులో కేవలం 3 లక్షల టన్నులు మాత్రమే ఇవ్వగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఏర్పడిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి అన్నారు.యూరియా ఎరువులు కేంద్ర ప్రభుత్వం పరిధిలో కాబట్టి ఇప్పటికైనా బిజెపి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్రంతో మాట్లాడి రాష్ట్రంపై వివక్ష వీడి రైతులకు సరిపడా యూరియా అందించాలని లేనిపక్షంలో ప్రజా రైతు అగ్రహాన్ని గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని నిర్మల రెడ్డి అన్నారు. ఎరువుల కొరత కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఏర్పడిందని, దీన్ని రాష్ట్ర ప్రభుత్వంపై ఉండెలా ప్రయత్నం చేస్తున్నారు,కానీ ప్రజలు ఎవరు నమ్మరని దీనిపై ఇప్పటికే రాష్ట్ర సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి ఎన్నో సార్లు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండబడిన కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు విన్నవించారని, ఇకనైనా బిజెపి మంత్రులు ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఆమె అన్నారు.ం

## సారు జరా ట్రాన్స్ఫార్మర్ను జర పక్కకు తొలగించండి సార్




కుత్బుల్లాపూర్ జులై 7(వాయిస్ టుడే): సూరారం ఎక్స్ రోడ్లో ఉన్నటువంటి ట్రాన్స్ఫారం చాలా ప్రమాదకరంగా మారిందని రాకపోకలు భారీ వాహనాలు కాలనీలకు వెళ్ళేటప్పుడు దానికి తలిగే ప్రమాదం ఉందని ఒకసారి తగిలినట్టుగా తెలుస్తుందని ఇది తగిలితే పెద్ద ప్రమాదం సంభవించొచ్చని ఆర్టీసీ బస్సు గానీ స్కూల్ బస్సు కలిగినచో పిల్లలకు పెద్ద ప్రమాదం ఇట్టి విజయమై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని ఇకనైనా దాన్ని తొలగించే ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్క మిషనర్ స్థానిక సర్కిల్ కమిషనర్లకు కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది జోనల్ మిషనర్ మాటల్లుడుతు త్వరలో తొలగితమము అన్నారు. జంట సర్కిలలో బహుళ అంతస్తులు నిర్మించి సొంతంగా ట్రాన్స్ఫారాలు స్థలం విడవకుండా రోడ్లపై ఏర్పాటు చేయడం చాలా ప్రమాదకరమని భవిష్యత్తులో ఏదైనా పైప్ లైన్ వియాలంటె రోడ్లు పగలగొట్టవలసి వస్తుందని ఇకనైనా ట్రాన్స్ఫారం వేసేటప్పుడు మున్సిపల్ యొక్క అనుమతి లేనిది రోడ్లపైన ట్రాన్స్ఫర్ చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ కు నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

జోనల్ పరిధిలో నాణ్యతలేని ప్లాస్టిక్లు నివారించాలని మరియు ప్లాస్టిక్తో చేసిన ఇస్తరాకులను కూడా మార్కెట్లో రాకుండా చూడాలని తయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ దేవస్థానాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా వారికి పండుగ సందర్భంగా చెక్కులు ఇస్తున్న సందర్భంగా ప్రతి కమిటీ సభ్యునికి వివరంగా తెలియజేయాలని జోనల్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది



## ఘనంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ జులై 7(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లినిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి లి జన్మదిన సందర్భంగా లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి , కోలన్ వీరేందర్ రెడ్డి లి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, %×చీఖజ, చీాఖ×% నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పలు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.




## ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి: డాక్టర్ చెరుకు సుధాకర్

హైదరాబాద్, జూలై 07: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం చైర్మన్ సుల్తాన్ యాదగిరి అధ్యక్షతన బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమనాయకులు చెరుకు సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చెరుకు సుధాకర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మాజీ మంత్రి హరీష్ రావు, బి ఆర్ ఎస్ మాట్లాడాలని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీలు ఉద్యమించారు. బి ఆర్ ఎస్ రావుల పార్టీ, కాంగ్రెస్ రెడ్ల పార్టీ అని తెలిపారు. బహుజన నాయకత్వం ను బలోపేతం చేయాలి అని పేర్కొన్నారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.

## 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ దేదీప్య



జూబ్లీహిల్స్ జులై 7 (వాయిస్ టుడే): వెంగళరావు నగర్ డివిజన్ సిద్ధార్థ నగర్ లోని 20 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన వెంగళరావు నగర్ కార్పొరేటర్ దీదీప్య విజయ్.. అదేవిధంగా సిద్ధార్థ నగర్ కాలనీ వాసులతో కలిసి సమస్యలను తెలుసుకున్న కార్పొరేటర్.. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ నగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్.. కంటెస్టెంట్ కార్పొరేటర్ శ్యామ్ ముదిరాజ్.వేణు (జనరల్ సెక్రెటరీ).పవన్ ముదిరాజ్..వేణు.. (కిట్టు) కృష్ణ సత్యనారాయణ.. పూజారి బాలు..బాలకృష్ణ.. శారద. విజయ్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సర్ మీకు చూస్తుంటే మాగంటి గోపినాథ్‌ను చూసినట్టు ఉన్నారు: షేక్ పేట్ ప్రజలు

జూబ్లీహిల్స్ 7 జులై (వాయిస్ టుడే..) షేక్ పేట్ బూత్ కమిటీ మెంబర్స్ తో కలిసిన మాగంటి వజ్రనాథ్... షేక్ పేట్ ప్రజలు మాట్లాడుతూ దివంగత జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ ఉన్నప్పుడు మా ప్రతి సమస్యలు ప్రతి పథకాలు చూసుకునేవారు.. కానీ ఇప్పుడు మాకు ఎవరు లేరు.. షేక్పేట్ ప్రజలని చూసుకునే నాయకుడే లేడు... మాగంటి గోపీనాథ్ చేసిన సేవలను వివరించారు... ప్రజలు మాట్లాడుతూ మీకు చూస్తుంటే మా దివంగత మాగంటి గోపీనాథ్ గారికి చూసినట్టే ఉన్నది సారు.. అధిష్టానం మీకు సీట్ ఇస్తే మా . షేక్పేట్ లో ఉన్న ప్రజల సమస్యలను పూర్తి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో షేక్పేట్ బూత్ కమిటీ సభ్యులు. షకీల్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు...




## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి

**మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు**

కుత్బుల్లాపూర్ జులై 7(వాయిస్ టుడే)బీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 2,10,500/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి చెక్కులను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన ఐదుగురు -5 లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మినీ ఇండియా : కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 7(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు...

అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అనేది భారతదేశంలో ఉన్న అన్ని జాతీప్రజల భంఢగారం అని దీనిని మినీ ఇండియా. అంటుంటే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు..

నిరుద్యోగులకు, నిరుపేదలకు ఉపాధికల్పన స్తావరంగా కుత్బుల్లాపూర్ మారిందాన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింద అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు...

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి..

**త్వరలో వంటశాల, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**



పటాన్చెరు : పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళు తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు.

ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు.. వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం, శాలహారం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, గ్రామ పెద్దలు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ సిబ్బంది, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో డాక్టర్ అల్లంకి దివ్యకు పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని అల్లంకి దివ్య డాక్టరేట్ కు అర్హత సాధించారు. తాత్కాలిక ఎంహెచ్డీ సహజ ఉష్ణప్రసరణ ప్రవాహ సమస్యల పరిమిత మూలక విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి శేరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్డీ) సహజ ఉష్ణప్రసరణ ప్రవాహాల యొక్క తాత్కాలిక ప్రవర్తనను విశ్లేషించడానికి బలమైన పరిమిత మూలక పద్ధతి (ఎంఈఎం) ఫ్రేమ్ వర్కును డాక్టర్ దివ్య మార్గదర్శక అధ్యయనం పరిచయం చేస్తుందని తెలిపారు. ఈ అధునాతన మోడలింగ్ విద్యుత్తుగా నిర్వహించే ద్రవాలలో ఉష్ణోగ్రత, వేగం, అయస్కాంత క్షేత్రాల మధ్య సంక్లిష్ట పరస్పర చర్యలను ఖచ్చితంగా సంగ్రహిస్తుందన్నారు. అణు రియాక్టర్ శీతలీకరణ, భౌగోళిక భౌతిక, లోహ ప్రక్రియలు, అంతరిక్ష సాంకేతికతలో అనువర్తనాలకు కీలకమైన అంతర్దృష్టులను అందిస్తుందని పేర్కొన్నారు. అస్థిర ఎంహెచ్డీ పద్ధతులలో నాన్ లీనియర్ పాక్షిక అవకలన సమీకరణాలను పరిష్కరించడంలో అంతర్లీనంగా ఉన్న సవాళ్లను పరిష్కరించడం ద్వారా, డాక్టర్ దివ్య పరిశోధన అంచనా సామర్థ్యాలను పెంచుతుందని తెలిపారు. థర్మల్-ఫ్లూయిడ్ వ్యవస్థల మెరుగైన రూపకల్పన, ఆప్టిమైజేషన్ కు మార్గం సుగమం చేస్తుందన్నారు. డాక్టర్ దివ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ దివ్య భవిష్యత్ పరిశోధన, విద్యా కార్యకలాపాలలో నిరంతర విజయం సాధించాలని వారు అభిలషించినట్టు తెలియజేశారు.



## వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్పి పి హెచ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు %ఽ% సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఆనంద్, తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ (టి యం డి ఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్, దివ్యాంగ్ సంఘాల నాయకులు కంచిగారి మహేష్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, సామాజిక కార్యకర్త బాపు వెంకన్న, పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల సంక్షేమం అభివృద్ధి కొరకు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలతో పాటు వికలాంగుల హక్కుల పోరాట సమితి మీ దృష్టికి తీసుకొస్తున్న ఇతర అంశాల పరిష్కారం గురించి... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాము.

ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం అభివృద్ధి గురించి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలు వాటి అమలుకు ఇచ్చిన హామీల విషయంతో పాటు వికలాంగుల హక్కుల పోరాట సమితి గతంలో ప్రభుత్వం ముందు పెండింగ్లో ఉన్న పలు అంశాల అమలుకై విహెచ్పి వ్యవస్థాపక అధ్యక్షులుగా ప్రభుత్వ పెద్దలకు సామాజిక బాధ్యతనే కాకుండా మానవియకోణంతో విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 18 నెలలు కావస్తున్నప్పటికి అన్ని అవయవాలు ఉండి ఏదో ఒక పని చేసుకొని జీవించగల వర్గాలకు ఏదో విధంగా మీకు వీలు అయినంత వరకు హామీలు నేరవేర్చుకుంటూ వస్తున్నారు. అవయవ లోపాలతో ఏలాంటి పనులు చేసుకొలేకున్న వారికి, కన్న తల్లిదండ్రులకు, తోడబుట్టిన, వారి జీవిత భాగస్వాములకు, ఇటు కుటుంబంలో అటు సమాజంలో వివక్షతకు గురవుతున్న వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం బాధకరం, విషాదకరం. ఈ విషయాలను ఆయా సమయా సందర్భాలలో వికలాంగుల హక్కుల పోరాట సమితి చెబుతూ వస్తుంది. అయినా ప్రభుత్వ స్పందన లేదు.

కనుక ఇప్పటికైన జూలై 5వ తేది లోపల ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలతో పాటు ఎప్పటి నుండో ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఈ క్రింది అంశాల అమలుకు తక్షణ చర్యలు తీసుకొవాలని కొరుచున్నాము.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మరియు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ని కలిసి పటాన్‌చెరు నియోజకవర్గ పలు అభివృద్ధి అంశాలపై సమీక్షలో సమావేశంలో పాల్గొన్న పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి పనులకు సహకరిస్తానన్న మంత్రి ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఉద్యమకారుల హక్కులకై బిఆర్ఎస్ పార్టీ మాట్లాడాలి...

### డాక్టర్ చెరుకు సుధాకర్....

### టీ యు జేసి నూతన కార్యవర్గం ఎన్నిక....



సికింద్రాబాద్, జూలై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఇచ్చిన హామీలు రెండేళ్లుగా అమలు చేయటం లేదని, ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ లు మాట్లాడాలని డాక్టర్ చెరుకు సుధాకర్ సూచించారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చైర్మన్ సుల్తాన్ యాదగిరి అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ నాయకులు చెరుకు సుధాకర్, బత్తుల సోమయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఉద్యమకారుల కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రావుల పార్టీ, కాంగ్రెస్ రెడ్ల పార్టీ అని తెలిపారు. కెసిఆర్ ఆయన కుటుంబం కోసం చేస్తే, రేవంత్ రెడ్డి కూటమి కోసం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర సాధన కోసం ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీలు ఉద్యమించారనీ,

బహుజన నాయకత్వం ను బలోపేతం చేయాలి అని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో కెళ్లి ఉద్యమకారులను ఐక్యం చేసి మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. మంత్రులను తిరుగకుంట చేస్తేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయకపోతే రేవంత్ రెడ్డి ఇంటి నీ ముట్టడిస్తామని, ఢీల్లికి వెళ్లి ఉద్యమకారుల హక్కులను సాధించుకుంటాం అని పేర్కొన్నారు.

**టీ యు జేపీసీ నూతన కార్యవర్గం....**

కార్యవర్గ సమావేశం అనంతరం టియు జేఏసీ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. టియుజేఏసీ చైర్మన్ గా సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా బత్తుల సోమయ్య, సంగిశెట్టి క్రిస్టఫర్, వైస్ ప్రెసిడెంట్ భోగి పద్మ, కార్యదర్శి గా ఎస్ డి రషీద్, విద్యార్థి విభాగం రాజేంద్రప్రసాద్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గా కోతి మాధవి రెడ్డి, కార్యదర్శి అంజలీదేవి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టోఫర్, బోగే పద్మ, కోతి మాధవి, డోలకి యాదగిరి, అంబాల రామారావు, ఉల్లంగి పద్మ, ఫక్రుద్దీన్, అంగిడి బిక్షం, వి. అరుణ, తునికుపాటి చారి, గడ్డమీద పరశు రాములు, గట్టు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న దీపక్ రెడ్డి

జూబ్లీహిల్స్ 7 జులై (వాయిస్ టుడే): హైదరాబాద్ సెంట్రల్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఇచ్చిన సమస్యల పై పోరాటం పిలుపు మేరకు రహ్మత్ నగర్ డివిజన్ లోని బ్రహ్మ శంకర్ నగర్ లో డివిజన్ అధ్యక్షులు తాంగేళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో డివిజన్ లోని ప్రజల ఇండ్ల పై ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను తొలగించాలని ఎస్ పి ఆర్ హిల్స్ నుండి కార్మికనగర్ వరకు పాదయాత్ర చేస్తూ సంతకాలు సేకరణ చేసి ఈ యొక్క తీగలను వెంటనే తొలగించాల్సింది గా కోరుతూ చీఫ్ ఇంజనీర్ చిరంజీవి ను వినతి పత్రం ఇవ్వడం జరిగింది...ఈ యొక్క కార్యక్రమం లో కోలన్ సత్యనారాయణ, చింటూ, భరత్ గౌడ్, రామకృష్ణ,రాందరి బాబు,శ్రీనివాస్ రెడ్డి,నగేష్, కిషోర్,విశాల్ సింగ్, శంకర్,కాశి, భాస్కర్, గణేష్,అనిల్,గోపాల్, ప్రశాంత్, శ్యామ్,సౌభాగ్య లక్ష్మి, శివ,షేరెఅలం,మహేందర్ పాల్గొన్నారు.



## సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన మందకృష్ణ మాదిగ....

### బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు...

సికింద్రాబాద్, జూన్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేశారని బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పార్సిగుట్ట లోని కార్యాలయానికి వచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగను బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు శాలువతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమాన్ని ప్రారంభించి దశాబ్దాల పాటు సమాజ సేవకు తన జీవితాన్ని మందకృష్ణ మాదిగ అంకితం చేశారని తెలిపారు. దళిత సామాజిక వర్గ సమస్యలను తన భుజాన వేసుకొని ముందుకు నడిచి పరిష్కరించారని చెప్పారు. తన కోసం కాకుండా జాతి ప్రయోజనాల కోసం అణిచి వేత నిర్బంధాలను ఎదుర్కొని 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత విజయాన్ని ముద్దాడడం సంతోషంగా ఉందన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ బకాయిలను విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

### జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి కు వినతి పత్రం



సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ లను ప్రభుత్వం విడుదల చేయడం లేదనీ, ఫీజులు విడుదల చేయక పోవడం వల్ల కళాశాలల యజమానులు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారనీ, తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి కు సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 8,158 వేల కోట్లు ఫీజుల బకాయిలు ఉన్నాయనీ, గత ప్రభుత్వం బకాయిలు విడుదల చేయలేదనీ, 18 నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బకాయిలు విడుదల చేయడం లేదన్నారు. కళాశాలల యజమానులు సర్టిఫికేట్స్ ఇవ్వకపోవడంతో పై చదువులకు విద్యార్థులు వెళ్ళడం లేదనీ, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్, ఉపాధ్యక్షులు శ్రీమన్, నాగేందర్, సహాయ కార్యదర్శి రజనీకాంత్, సహన వేమన తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ కె.వెంకట సుబ్బారావు, ఎస్ఐ జి.గిరీష్ కుమార్ కు శుభాకాంక్షలు వెల్లువ



కూకట్‌పల్లి, జులై 7(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ హెచ్ఓ కె.వెంకట సుబ్బారావు మరియు ఎస్ఐ జి.గిరీష్ కుమార్ లకు మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చన్నుపాషా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ అన్వర్, ఎండీ ఖాజాపాషా, ఫిరోజ్, కాశెట్టి రామకృష్ణ, పెరుమాండ్ల అభిమన్యు, ఎండీ షేరు, దేవేందర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌కు సంపూర్ణ మద్దతు: ఐద్వా




సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు కూలీల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జూలై 9 న కూలీలు, రైతు సంగాలు చేపట్టనున్న సమ్మె, గ్రామీణ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణా రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు సోమవారం ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణజ్యోతి, సహాయ కార్యదర్శి కె.ఎన్ ఆషాలత లు మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌక గా అంబానీ, అదానీ లాంటి ప్రవేటు సంస్థలకు అమ్మేస్తున్నదనీ, దేశానికి నవరత్నాలుగా భావించే సింగరేణి, రైల్వేలు, ఎలసి, జిఐసి, మైనింగ్, ఆయిల్, ఉక్కు మొదలగు విలువైన దేశ సంపదను ప్రవేటుపరం చేస్తున్నదన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రభుత్వం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నవనీ, అందులో ప్రధానంగా మహిళలు ఉపాధి కోల్పోయారన్నారు. మరోవైపు పెరుగుతున్న ధరలు సామాన్యుల ఆకలి చావులకు కారణమవుతున్నవనీ, బ్రతుకు గ్యారెంటీ లేక యువత ఆత్మహత్యలు ( ప్రభుత్వ హత్యలు) పెరుగుతున్నవన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 26 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కును, సమస్యలపై ప్రశ్నించే హక్కులు కాలరాస్తున్నద న్నారు. ఇప్పటికే పని చేస్తున్న పరిశ్రమల్లో రక్షణ లేక, సిగాచి సంస్థలో మాదిరిగా ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మృతి చెందుతున్నారన్నారు. కార్మీకులు వారానికి 90 గం. పని చేయాలని, 12 గం. పని చేయాలని వ్యాపార వేత్తలు అంటున్నారు. దీన్ని సమర్థిస్తున్నట్లుగా కార్మీకుల జీవితాలను, వారి సాధించుకున్న హక్కును కాలరాస్తూ మహిళలకు రాత్రి సిఫ్టులు డ్యూటీ చేయాలని 10 గం.లు కార్మీకులందరూ పని చేయాలని తెలంగాణాతో సహా మరి కొన్ని రాష్ట్రాలు జిఓలు తీసుకురావడం దుర్మార్గమన్నారు. నిరుద్యోగం పెరిగిందనీ, యువతను అసాంఘీక కార్యకలాపాలకు పావులుగా మార్చే కుట్రలో భాగంగా మత, కుల, ప్రాంతీయ విభజనలు తెచ్చి రాజకీయ ప్రయోజనాలకు వారిని ఉపయోగించు కుంటున్నారన్నారు. మహిళలకు భద్రత లేదనీ ముఖ్యంగా బీజేపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై హింస మొదటి స్థానంలో ఉందన్నారు. విద్యకు, వైద్యనికి, ఉపాధి హామీ పనులకు, మహిళా శిశు సంక్షేమానికి నిధుల్లో కొత విధించారన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలని, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని రైతులు చేస్తున్న పోరాటంపై ప్రభుత్వం స్పందించడం లేదు కాబట్టి ఈ నెల 9న జరిగే దేశ వ్యాపిత కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ కు ఐద్వా సంపూర్ణ మద్దత్తు తెలియజేయడంతో పాటు అన్ని జిల్లాలలో మహిళలందరినీ ఈ బందులో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# అత్యంత భద్రత గల నగరంగా తీర్చిదిద్దే దిశగా హైదరాబాద్ పోలీసులు ముందడుగు





## పాఠశాలలు, కాలేజీల్లో సేఫ్టీ క్లబ్లు ప్రారంభం

సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా హైదరాబాద్ సిటీ పోలీస్ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సేఫ్టీ క్లబ్ కార్యక్రమాన్ని సోమవారం ఏవి కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ జోన్ డిసిపి శిల్పవల్లి, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన దాసరి, కళాశాల ప్రిన్సిపాల్ రాజలింగం లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి శిల్పవల్లి మాట్లాడుతూ..ఈ సేఫ్టీ క్లబ్ లు పిల్లలను కట్టడి చేయడం కోసం కాదు, వాళ్లను శక్తివంతంగా తయారు చేయడానికని, పిల్లలకి భద్రత ఎలా ఉండాలో, ఏం చేయాలో నేర్పడానికి ఇది మంచి అవకాశమన్నారు. యువత ప్రమాదాలను గుర్తించి, తగిన విధంగా వివేకం తో స్పందించేలా, సమస్యను ధైర్యంగా ఎదుర్కొనేలా చేస్తుందన్నారు. ఈ క్లబ్లు హైదరాబాద్ను భద్రమైన నగరంగా ముందుకు తీసుకుని వెళ్ళే విధంగా, తెలంగాణను డ్రగ్–ఫ్రీ రాష్ట్రంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ..ఈ క్లబ్ విద్యార్థుల్ని బాధ్యతతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నం అని, ఇవి కేవలం క్లాస్రూమ్ కార్యక్రమాలు కాదు, జీవితానికి అవసరమైన పాఠాలు నేర్పేవి. ప్రతీ స్కూల్, కాలేజ్ ల లో కూడా ఇవి ఏర్పాటు కావాలన్నారు. విద్యార్థులు డిస్ట్రాక్షన్కు దూరంగా ఉండాలనీ, క్రమశిక్షణ, కృషితో జీవితంలో విజయం సాధించవచ్చన్నారు.

ఈ క్లబ్ లు యువతను చేంజ్ ఏజెంట్స్ గా తయారు చేస్తాయన్నారు. ఇవి తెలంగాణను సురక్షిత రాష్ట్రంగా మరింత ముందుకు తీసుకుని వెళ్ళే రథచక్రాలు అవుతాయన్నారు. ఏవీ కళాశాల ప్రిన్సిపాల్ రాజలింగం మాట్లాడుతూ..ఈ రోజుల్లో భద్రత అనేది కేవలం పాఠశాల గేట్ల వరకే పరిమితం కాదు. మనసు, భావోద్వేగాలు, డిజిటల్ ప్రపంచంలోనూ పిల్లలకి రక్షణ అవసరం అన్నారు. మా కాలేజ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థిగా ఉండటం గర్వకారణమన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి మా కాలేజ్ వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, హైదరాబాద్ కలెక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దొమల్గూడ ఎస్ హెచ్ ఓ, గాంధీనగర్ ఏసీపీ లకు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఅడ్డిక్షన్ థెరపిస్ట్ దేవిక, ఎన్సీబీ ప్రతినిధి ఆశిష్ చక్రవర్తి, ఏవీ కాలేజ్, సెయింట్ థెరిసా కాలేజ్, భారత్ స్కాట్స్ %డ% గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

**సేఫ్టీ క్లబ్ ల పనితీరు....**

ఈ సేఫ్టీ క్లబ్ లు ప్రధానంగా నాలుగు అంశాలు భౌతిక భద్రత, సైబర్ భద్రత, డ్రగ్స్ నివారణ, మానసిక ఆరోగ్యం పై దృష్టి సరిస్తాయి. విద్యార్థుల నేతృత్వంలో ఉండే ఈ క్లబ్ల ద్వారా, వారు భద్రత, బాధ్యత, మరియు ఆత్మస్థైర్యం ఎలా పెంచుకోవాలో నేర్చుకుంటారు.

**ప్రతి స్కూల్/కాలేజ్ లో ఈ క్లబ్ ఇలా ఉంటుంది:**

చైర్మన్ గా ప్రిన్సిపాల్,
కన్వీనర్ గా బాలమిత్ర ఉపాధ్యాయులు
తల్లిదండ్రుల వాలంటీర్ సేఫ్టీ గైడ్
సేఫ్టీ అడ్వకేట్స్ గా విద్యార్థులు

**ప్రధాన కార్యకలాపాలు:**

సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు
డ్రగ్ ఫ్రీ క్యాంపస్ డ్రైవ్స్
మానసిక ఆరోగ్య వారాలు
సెల్ఫ్ డిఫెన్స్, ఫైర్ డ్రిల్స్
పియర్ అంబాసిడర్ల ప్రోగ్రామ్
తల్లిదండ్రుల వర్క్ షాప్లు
న్యాయ అవగాహన సెషన్లు

ఈ క్లబ్లు స్కూల్స్ కాలేజీల్లో భద్రతను మెరుగుపరుస్తూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతాయి.

## ఇంటి నుండి వెళ్లిన ఓ వ్యక్తి అదృష్టం



కూకట్ పల్లి, జులై 7(వాయిస్ టుడే) కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఇంటి నుండి బయటకు తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఈ మేరకు సీఐ వెంకట సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం మూసాపేట జనతానగర్ ప్రాంతానికి చెందిన నుండి ఓ వ్యక్తి ఇంటి నుండి బయటకు వెళ్లాడు. ఈ మేరకు లింగరాజ్ బారిక్, తండ్రి భీమ,(56) కార్మికుడిగా పని చేస్తున్నాడు. స్థానిక ఎస్ఎం మోడల్ స్కూల్ సమీప ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఈ క్రమంలో పరిసర ప్రాంతాలలో తెలిసిన వ్యక్తులను విచారించిన అతని ఆచూకీ లభించలేదు. సోమవారం కూకట్ పల్లి పోలీసు లకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు ఎవరైనా 8712663149 సమాచారం ఇవ్వాలని కోరారు.

## నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన కె.వి సుబ్బారావుకి శుభాకాంక్షలు

**కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ సభ్యులు.**



కూకట్పల్లి : జూలై 07(వాయిస్ టుడే) కూకట్పల్లి సీఐగా శనివారం రోజు కె.వి సుబ్బారావు నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో సోమవారం రోజు కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ కె.వి సుబ్బారావు మాట్లాడుతూ కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరు ఏలాంటి సమస్యలు,ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని కోరారు. కూకట్పల్లి జోన్ లోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన మాట్లాడారు.అలాగే ఎవరైనా చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ కె.వి సుబ్బారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్,జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,సుజాత,సభ్యులు శైలజ,సునీత తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే కాలమంతా మధ్యవర్తిత్వానిదే

ఎల్.బి.నగర్: రాబోయే కాలమంతా మధ్యవర్తిత్వానిదేనని, ప్రజలు ఎలాంటి సమస్యలు వచ్చినా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాల్సిన సమయం వచ్చిందని సుప్రీంకోర్టు మధ్యవర్తుల అసోసియేషన్ అధ్యక్షుడు సంతాన కృష్ణన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఎల్.బి.నగర్లోని అమికా మధ్యవర్తిత్వ కేంద్రంలో 40 గంటల శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అమికా లాంటి మధ్యవర్తిత్వ కేంద్రాలు అనేకం రావాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులంతా మధ్యవర్తిత్వంలో శిక్షణ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ప్రత్యేక శిక్షకురాలిగా వ్యవహరించిన గంధా సాహు మాట్లాడుతూ.. కోర్టుల చుట్టూ తిరిగి సమయం, డబ్బు వృథా చేసుకున్నవారు అనేకమంది ఉన్నారని తెలిపారు. శిక్షణకు హాజరైనవారంతా మధ్యవర్తిత్వంలో మెలకువలు నేర్చుకుని కోర్టులపై భారం తగ్గించాలని సూచించారు. ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులోనూ నిర్వహిస్తామని అమికా అధ్యక్షురాలు జ్యోతిరావు పేర్కొన్నారు.



## ఇనాక్ సాహిత్యాన్ని ఇతర భాషల్లోకి అనువదించాలి

గాంధీనగర్: కొలకలూరి ఇనాక్ సాహితాన్ని దేశంలోని వివిధ భాషల్లోకి సైతం అనువదించాలని తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. త్యాగరాయగానసభ నిర్వహణలో శ్రీ వేంకటేశ్వర వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ 'సాహితీ సప్తాహం'లో భాగంగా.. కొలకలూరి ఇనాక్ నాటకం ఆధారంగా ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి రచించిన 'తిరుప్పాళ్ ఆళ్వార్ జీవిత చరిత్ర' గ్రంథావిష్కరణ సోమవారం జరిగింది. దీన్ని ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పాటిబండ్ల సత్యనారాయణప్రసాద్ ఆవిష్కరించి మాట్లాడారు.

# షేక్స్పియర్ జ్ఞానం, అభిప్రాయాలు నేటి తరానికి ఎంతో ముఖ్యం

అమీర్పేట: షేక్స్పియర్ జ్ఞానం, అతని అభిప్రాయాలు నేటి తరానికి ఎంతో ముఖ్యమైనవని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మాజీ కార్యదర్శి వి.ఎస్.రవి రాసిన 'కన్ఫెషన్ ఆఫ్ ఏ షేక్స్పియర్ అడిక్ట్' పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించారు. అమీర్పేటలోని గ్రీన్ పార్క్ హోటల్లో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. హిందూ గ్రూప్ పబ్లిషింగ్ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఛైర్పర్సన్ నిర్మల లక్ష్మణ్ వ్యక్తిగత కారణాలతో హాజరుకాలేకపోవడంతో తన అభిప్రాయాలను లేఖ రూపంలో పంపారు. వి.ఎస్.రవి రాసిన పుస్తకం షేక్స్పియర్ను ప్రేమించే ఎంతో మందికి ఆనందం కలిగిస్తుందన్నారు. షేక్స్పియర్ కవితలతో మానవ స్వభావం, భావోద్వేగాల గురించి వివరించిన విధానాన్ని రచయిత ఈ పుస్తకంలో కళ్లకు కట్టినట్టు చూపారని పేర్కొన్నారు.



తమిళనాడు మాజీ గవర్నర్ రామ్మోహన్రావు మాట్లాడుతూ... షేక్స్పియర్పై లోతైన అధ్యయనం చేసిన రవి ఆ విశేషాలను పుస్తకం ద్వారా తెలియజేసిన తీరు ఎంతో గొప్పగా ఉందని ప్రశంసించారు. ఈ పుస్తకం సాహితీ విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏకే ఖాన్ మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్.చక్రవర్తి, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎం.వి.కృష్ణారావు, పబ్లిషర్ దివాకర్, జయంతి రవి పాల్గొన్నారు.



## ప్రజల ప్రాణాల అంశంలో నిర్లక్షంగా వ్యవహరిస్తే తీవ్ర చర్యలు తప్పవు

### సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): వివిధ ప్రాంతాల్లో పాత ప్రభుత్వ నివాస సముదాయాలు శిథిలావస్థకు చేరినప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శిథిల భవనాల్లో నివాసముంటున్న వారి జీవితాలతో చెలగాటమాడితే తీవ్ర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీ బీ ఎన్ నగర్ లో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రభుత్వ నివాస సముదాయాలు శిథిల స్థితికి చేరి తరచుగా పై కప్పు పెచ్చులుడుతున్నాయి. సోమవారం సైతం ఈ తరహా సంఘటన చోటు చేసుకుంది. దాంతో స్థానిక నివాసులు, హౌసింగ్ అధికారులతో పద్మారావు గౌడ్ సోమవారం సీతాఫలమండి లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సీ బీ ఎన్. నగర్ బస్తీ నేతలు, నివాసులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అపాయకరంగా నిలుస్తున్న పాత ఇళ్ళను వెంటనే తొలగించాలని, కొత్త ఇళ్ళను నిర్మించాలని అధికారులను కోరారు. ప్రజల ప్రాణాల అంశంలో నిర్లక్షంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన తో టెలిఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. త్వరలోనే బస్తీని సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.




## హక్కుల ఉద్యమం మాదిగ దండోరా....

### బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు

సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): అణిచివేత నుండి ఆవిర్భవించిన హక్కుల ఉద్యమం మాదిగ దండోరా అని బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్లూ మెన్ చౌరస్తా, నామాల గుండు, సీతాఫల్మండి చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండాను అంబాల రాజేశ్వరరావు ఎగర వేసి మాట్లాడారు. షెడ్యూల్ కులాల రిజర్వేషన్లను 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయాలని 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సుదీర్ఘ పోరాటం జరిగిందని తెలిపారు. సుప్రీంకోర్టు ద్వారా అందరికీ సమాన న్యాయాన్ని అందించిన ఏకైక హక్కుల ఉద్యమం మాదిగ దండోరా అని పేర్కొన్నారు. ఎందరో నాయకులు పాల్గొన్నప్పటికీ దీని నాయకత్వాన్ని పూర్తిస్థాయిలో ముందుకు తీసుకెళ్ళింది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. దండోరా ఉద్యమే కాకుండా మందకృష్ణ మాదిగ వికలాంగుల పెన్షన్, వితంతువుల పెన్షన్, గుండెజబ్బు పిల్లల ఆపరేషన్లు, రిజర్వేషన్ల ప్రమోషన్ కోసం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను పునరుద్ధరించంటం కోసం జరిపిన అనేక పోరాటాలు విజయవంతం అయ్యాయని తెలిపారు. తమ హక్కుల కోసం జరిగిన ఈ పోరాటాన్ని గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా హక్కుల విజయోత్సవ సభగా మాదిగ దండోరాను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



## బీసీలు రాజ్యాధికార సాధనే ధ్యేయంగా నిరంతరం ఉద్యమించాలి....

**బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు**

**రిటైర్డ్ ఐఎస్ చిరంజీవులు...**

**బీసీ బోనం పోస్టర్ ఆవిష్కరణ...**

సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలు రాజ్యాధికార సాధనే ధ్యేయంగా నిరంతరం ఉద్యమించాలనీ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు రిటైర్డ్ ఐఎస్ చిరంజీవులు అన్నారు. మంగళవారం ఓ.యు ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఆల్ బ్యాక్వర్డ్ క్యాస్టేస్ జేఏసీ(ఎబిసి జేఏసీ) ఆధ్వర్యంలో బీసీ హక్కుల బోనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు రిటైర్డ్ ఐఎస్ చిరంజీవులు, ప్రొ.రామ్ షెఫర్డ్, ప్రొ. పరంధాములు హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులుగా ఇటువంటి సాంస్కృతిక ఉద్యమాలతో ప్రజలను పోరాటాలలో భాగస్వామ్యం చేస్తూ వారికి జరుగుతున్న అన్యాన్ని వివరించడం మంచి పరిణామమన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఉద్యమానికి యూనివర్సిటీలు, విద్యర్థు లే కేంద్రం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎబిసి జేఏసీ నాయకులు నూకల మధు యాదవ్,అశ్వణ్, శ్రీధర్ యాదవ్,మహేష్ గౌడ్,ప్రసన్న,పగిళ్ళ ప్రశాంత్,నర్మద,కృష్ణ కొమ్మనబోయిన సైదులు యాదవ్,ఆర్ ఎల్ మూర్తి,రవి,సంతోష్,శ్రీనివాస్, శ్రీకాంత్,చిందం మధు,శివ,బొబ్బిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నాన్ టీచింగ్ అభ్యర్థులకు కె.జి.బి.వి ఆదర్శ పాఠశాలల ఇంటర్వ్యూల పూర్తి

### మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 7: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ పోస్టు హెడ్ కుక్ -1 ఆదర్శ పాఠశాల లో నాన్ టీచింగ్ అసిస్టెంట్ కుక్ -2 గల వాటికి మండలంలోని మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు దరఖాస్తులు స్వీకరించగా గడువు తేది లోపల 10 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను సోమవారం మండల విద్యాధికారి కార్యాలయం త్రిమెన్ కమిటీ ఆధ్వర్యంలో లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇట్టి ఇంటర్వ్యూ లకు10 మంది దరఖాస్తు చేసుకోగా (08) మంది మాత్రమే హాజరు కాగా వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు.తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో బీమా జయశీల ఆధ్వర్యం లో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంఈఓ తెలిపారు.దరఖాస్తు దారులను విడి విడిగా పలు ప్రశ్నలు వేయడం జరిగిందని త్రిమెన్ కమిటీ వారు వారి అభిప్రాయం మేరకు మార్కులు వేసి ఎంపిక ప్రక్రియ నిమిత్తం జిల్లాకు పంపించడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ తెలిపారు.



## యంఆర్పీస్ ఆవిర్భావ వేడుకలు పాల్గొన్న మాజీ మేయర్

కరీంనగర్, జూలై 07(వాయిస్ టుడే): యంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, కరీంనగర్ జిల్లా యం.ఆర్. పి.ఎస్. అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు,మాజీ మేయర్ సునీల్ రావు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, మరియు యం.ఆర్. పి.ఎస్. నాయకులు పాల్గొన్నారు.



## జమ్మికుంట పట్టణంలోని స్మశాన వాటిక భూమిని కాపాడండి

### జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత - కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్

జమ్మికుంట జూలై 7 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండే హిందూ స్మశాన వాటిక దారిని కబ్జా చేసిన ఎం ప్రకాష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం %ఖవూూ% జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 793/%ూ/2,793/దీ% గల భూమిలోని ప్రభుత్వం హిందూ స్మశాన వాటిక ను నిర్మించడం జరిగినది, ఇట్టి భూమికి దారి మెయిన్ రోడ్ నుంచి లోపలికి వెళ్లే విధంగా ఉండేదనీ ఆ యొక్క దారిని ప్రకాష్ రెడ్డి తన రాజకీయ పలుకుబడినీ ఉపయోగించి కబ్జా చేశారని, దీనివలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ దారి లేకపోవడం వల్ల మళ్లీ వేరే దారి నుండి రావడం పట్టణ ప్రజలకు చాలా దూరం అవుతుందని అన్నారు. గతంలో ఈ ప్రకాష్ రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని కబ్జా చేసి అక్కడ ఇల్లు నిర్మించారని ఈయన రాజకీయ, డబ్బు పలుకుబడితో ప్రభుత్వ భూమిలను కబ్జాలు చేస్తున్నారని కావున ఆయనకు సంబంధించిన భూములపై విచారణ చేసి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.



## సేవా లాల్ సంఘం ఆధ్వర్యంలో సంత్ శ్రీ రామ్ రావు బాపు జయంతి వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 7: (జడ్చర్ల )నవాబు పేట మండల్ పరిధిలో సోమవారం యన్మన్ గండ్ల గ్రామం గద్ద గుండు ఆవరణంలో బంజారా ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ శ్రీ రామ్ రావు బాపు మహారాజ్ 90వ జయంతినీ పురస్కరించుకొని సేవా లాల్ సంఘం సభ్యులు రాంచందర్ నాయక్, ఆధ్వర్యంలో భోగ్ బండరో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో రాంచందర్, లింబ్యా, తులసిరామ్, లక్ష్మణ్, శ్రీను, గోపీచంద్, దశరథ్, హిరు, నరేందర్, నర్సింహా తదితరులు పాల్గొనడం జరిగింది






# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి

### టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

### టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై అధికారులతో గవర్నర్ సమీక్షా

### టీబీ పేషెంట్ల పోషకాహార కిట్‌లకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ అర్థికసాయం

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని గవర్నర్ అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. ఇందులో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని.. వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు పీఎం ఎస్.ఎస్.వై , పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ.20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు. ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి: మంత్రి గొట్టిపాటి

గన్నవరం : ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని 33 మంది రోగులకు రూ.23.92 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఎల్.ఓ.సిలు, చెక్కులను సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి రోగుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన గొట్టిపాటి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో గన్నవరం నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వెంకట్రావు లాంటి ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్ లో అందించిన యార్లగడ్డను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. గన్నవరం నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యల పరిష్కరించాలంటూ తరచూ తనకు ఫోన్ చేసి వెంటపడుతున్నారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, ఉంగుటూరు మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, బాపులపాడు అధ్యక్షులు దయాల రాజేశ్వరావు, టిడిపి నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, మొవ్వా వెంకటేశ్వరరావు, మున్న రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, గంప శ్రీనివాస్ యాదవ్, రామవరప్పాడు ఉప సర్పంచ్ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ సి పి సదానందంను మర్యాదపూర్వకంగా కలిసిన అక్కన్నపేట ప్రశాంత్

### నూతన ఎస్ఐగా అక్కన్నపేటకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపిన ఎసిపి సదానందం



వాయిస్ టుడే ప్రతినిధి జులై 7 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ప్రశాంత్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ మర్యాదపూర్వకంగా ఏసిపి సదానందం ను కలిశారు ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఎస్సై ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అక్కన్నపేట మండలంలోని నేరాల నియంత్రణ కార్యక్రమం చేపట్టి అనేక అవగాహన కార్యక్రమం చేస్తానని అంతేకాకుండా ప్రజలలో మూఢనమ్మకాలపై మరియు నేరాలు జరగకుండా నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు నా ఉద్యోగ ధర్మానికి న్యాయం చేస్తానని ప్రజలు ఎల్లవేళలా నన్ను కలవచ్చని వారికి ఏ ఆపద వచ్చినా నాకు ఫోన్ చేస్తే నేను స్పందిస్తానని ప్రజల కోసమే నేను పాటుపడతానని ఈ సందర్భంగా అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్ తెలియజేశారు.

## ఈనెల 9న రాష్ట్రస్థాయి అండర్ - 15 గర్ల్స్ ఫుట్ బాల్ పోటీల ప్రారంభం

రామకృష్ణాపూర్ జులై 7 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో ఈనెల 9 నుంచి రాష్ట్రస్థాయి అండర్15 గర్ల్స్ ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం కానున్నాయి. పోటీల కోసం చేపట్టిన పనులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి ,క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి.రాజు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రఘునాథరెడ్డి, కమిషనర్ రాజు మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరగనున్నాయని,రాష్ట్రంలోని 12 జిల్లాలు కలిసి రాష్ట్రస్థాయి అండర్-15 గర్ల్స్ ఫుట్ బాల్ పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి 12 జట్లు పాల్గొంటారని లీడ్ కం నాకౌట్ విధానంలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన 22 మంది క్రీడాకారులను జాతీయస్థాయిలో జరిగే జూనియర్ గర్ల్స్ ఫుట్ బాల్ పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 12 జట్లు 27 పోటీల్లో తలపడతారని గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, ఓడ్నాల శ్రీనివాస్, భువనగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి అస్వస్థత

### .. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స

(కృష్ణా జిల్లా)గన్నవరం: గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. సోమవారం విజయవాడ బందర్ రోడ్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆయన చేరారు. ముక్కులో ఒక రందరం పూడి పోవడంతో శ్వాస తీసుకోవడానికి ఆయన బాధపడుతున్నారు. సబ్ జైల్లో ఉండగా కొన్నిసార్లు తీవ్ర ఇబ్బందికి గురవటంతో ప్రభుత్వాసుపత్రితో పాటు ఆయుష్ ఆసుపత్రిలోనూ చికిత్స పొందారు. బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత ఆయన తేలప్రోలు లోని గృహంలో ఉంటున్నారు. ప్రతిరోజు గన్నవరం, హనుమాన్ జంక్షన్, వీరవల్లి ఆత్కూరు, పోలీస్ స్టేషన్లలో కోర్టు ఆదేశాల మేరకు వివిధ కేసుల నిమిత్తం హాజరవుతున్నారు. అదేవిధంగా ప్రతి శనివారం ఆయా పోలీస్ స్టేషన్లకు వెళ్లి సంతకాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యపరంగా కొంత ఒత్తిడికి లోనవుతున్నారు. పైన కోర్టును గౌరవించి అన్నిచోట్లకు వెళ్లి వస్తున్నారు. ఇదిలా ఉండగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వంశీకి అన్ని పరీక్షలు నిర్వహించి ముక్కులో రంధ్రం పూడిపోయిందని, అందువల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుందని గుర్తించారు. వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పారు. శుక్రవారం ముక్కు ఆపరేషన్ కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు మరికొన్ని పరీక్షలు చేసి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలని సలహా ఇచ్చారు.



ఈ నేపథ్యంలో సోమవారం తీవ్ర జ్వరం రావడంతో పాటు గాలి పీల్చుకోవడానికి మరింత ఇబ్బంది అయ్యింది. ముక్కు ఆపరేషన్ చేస్తేనే ఫ్రీగా గాలి పీల్చుకోగలరని వైద్యులు తెల్చి చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడానికి వైద్యులు వెనుకాడుతున్నారు. ఈ క్రమంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోమని సలహా ఇచ్చారు. గాలి పీల్చుకునే సమస్య మరింత జటిలం కావడంతో వెంటనే బందర్ రోడ్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన చేరారు. వైద్యులు పరీక్షలు చేసి

జ్వరం తగ్గడానికి చికిత్సలు చేస్తున్నట్లుగా ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ముక్కు ఆపరేషన్ కు అవసరమైన పరీక్షలు చేస్తున్నారనీ, ఆయన బాగానే ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆయన గన్నవరం నియోజకవర్గంలో తిరుగుతున్నప్పుడు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి పలకరిస్తున్నారని, మహిళలు ఆయనను చూసి కంటతడి పెట్టుకుంటున్నారని స్నేహితులు చెప్పారు. ఆయన ఎడల ప్రజల్లో మరింత అభిమానం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎవరు తొందరపడి ఆసుపత్రికి వెళ్ళకూడదని విన్నవించారు.

# ఆడబిడ్డల పక్షాన పోరాటం - పేదల హక్కుల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధం

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ జూలై 7 (వాయిస్ టుడే): సోమవారం రోజు హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కమలాపూర్ మండలానికి చెందిన దాదాపు 100 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ఆడబిడ్డల భద్రత కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని. కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి అని, మొదట్లో రూ.50,000 నుంచి ప్రారంభించి, రూ.1,00,116 వరకు పెంచిన నేత%ెూ% ఆడబిడ్డలకు మేనమామలా నిలిచారు. ఈరోజు చెక్కులు ఇవ్వాల్సిన బాధ్యత, మండలానికి వెళ్లి అందించాలని ఉంది. కానీ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా అడ్డుకోవడం వల్ల హైకోర్టుకే వెళ్లాల్సి వచ్చింది. హైకోర్టు మొట్టికాయలు వేసిన తర్వాతే ప్రభుత్వం చెక్కులు ఇవ్వడం ప్రారంభించింది.



ప్రజలకు మేలు జరిగే పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుంది. నన్ను జైలుకు పంపినా, ప్రజల ప్రక్షణే ఉంటా. పేదల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధం, కేసీఆర్ కిట్ నిలిపివేయడం వల్ల ప్రభుత్వాసుపత్రుల్లో డెలివరీలు తగ్గాయి. పేరును మార్చినా సరే, ఆ పథకాన్ని కొనసాగించాలి. పథకం రాజకీయం కాకూడదు. వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన ఆరోగ్యశ్రీ పథకాన్ని కేసీఆర్ మార్చకుండా కొనసాగించారని గుర్తుంచుకోవాలి తెలియజేశారు. ఇప్పుడు రైతులకు ఇచ్చే రూ.12,000 కాకుండా, హామీ ప్రకారం రూ.15,000 ఇవ్వాలి. ఒక్క రైతుకు సగటున రూ.లక్ష బాకీ పడింది. యూరియా అందుబాటులో ఉంచాలి. కాళేశ్వరం నీటిని త్వరగా విడుదల చేయాలి. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మన నీళ్లను ఆంధ్రాకు తరలిస్తే ఊరుకోము."

"మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.2500 ఇవ్వాలి. హుజురాబాద్ నియోజకవర్గంలోని లక్షా 26 వేల మహిళలకు న్యాయం చేసిన తర్వాతే ఓట్లు అడగాలి. లేకపోతే మహిళలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి."

"తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ ఒక పార్టీ కాదు%ెూ% ప్రజల మనస్సుల్లో నాటుకుపోయిన జాగీరు. ఈ భూమిలో పేదల కోసం పోరాడే నేస్తం %-% మన బీఆర్ఎస్." అని స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రవీందర్ మండల సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, మాజీ జెడ్పీటీసీ నవీన్, ఇంద్రసేనా రెడ్డి కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గవర్నర్ చేతుల మీదుగా ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ యం కోర్స్‌లో గోల్డ్ మెడల్ అందుకొన్న కొల్లూరి రచన శ్రీ

వరంగల్ ( వాయిస్ టుడే ) జులై 07: హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో సోమవారం జరిగిన యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కాకతీయ యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యఅతిథిగా ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో గ్రాడ్యుయేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో గోల్డ్ మెడల్ సాధించిన వరంగల్ నగరంలోని రంగసాయిపేట కు చెందిన కొల్లూరి రచన శ్రీ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. కొల్లూరి రచన శ్రీ బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరు యోగానంద్ కూతురు అలాగే ప్రముఖ యూరాలజీ వైద్యులు డాక్టర్ శివకుమార్ సతీమణి,

ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న రచన శ్రీ మాట్లాడుతూ లా గోల్డ్ మెడల్స్ సాధించిన నలుగురి లో తాను ఉన్నానని, అనుకున్న లక్ష్యాన్ని అందుకున్నందుకు సంతోషంగా ఉందని,మరిన్ని లక్ష్యాలను సాధించాలనీ తాను ఎన్నుకున్న న్యాయవ్యవస్థలో లక్ష్యాలను చేరుకోని పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు చట్ట పరంగా న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. రచన శ్రీ ఎల్ ఎల్ బి ,ఎల్ ఎల్ ఎం లో గోల్డ్ మెడల్ సాధించినందుకు గాను ప్రముఖ అభ్యుదయ సేవాసమితి అధ్యక్షుడు సామాజిక వేత్త మండల పరశురాములు,బంధువులు స్నేహితులు రచన శ్రీ తమ అభినందనలు తెలిపారు. రచన శ్రీ ప్రస్తుతము నగరం లోని ప్రముఖ న్యాయవాది వి. విగ్నేష్ వద్ద న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్న డాక్టర్ రంజిత్

### తెలంగాణ ఉద్యమకారుడిగా సుపరిచితుడు



కాజీపేట, వాయిస్ టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం 23వ స్నాతకోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పి.హెచ్.డీ పూర్తిచేసిన విద్యార్థులకు గవర్నర్ డాక్టరేట్ పట్టాను అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుడిగా తనకున్న అనుభవంతో చరిత్ర విభాగం లో "ది ఇంపాక్ట్ అఫ్ ఎడ్యుకేషన్ ఆన్ తెలంగాణ అండర్ యునైటెడ్ ఆంధ్రప్రదేశ్ ఫ్రం1956-2014" అనే అంశంపై కాజీపేట మండలం తరాలపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ అరూరి రమేష్ సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా రంజిత్ డాక్టరేట్ అందుకున్నారు. అనంతరం రంజిత్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు లలిత రాజయ్య కృషివల్లనే ఈ డాక్టరేట్ పట్టా పొందినట్టు తెలిపారు. తరాలపల్లి గ్రామంలో మొట్టమొదటి పి.హెచ్.డీ పట్టా పొందిన వ్యక్తి డాక్టర్ అరూరి రంజిత్ కుమార్ కావడం గమనార్హం. తన లాగే ప్రతీ ఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని రంజిత్ కుమార్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి, వీసీ ప్రొపెసర్ ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థి శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే

### సంతాపసభలో పాల్గొన్న ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే చల్లా




హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: పరకాల మండలం మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. సోమవారం వరంగల్ ఉమ్మడి జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన స్వేరో పలకరింపు సంతాప సభలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. మొదటగా పరకాల బస్టాండ్ కూడలి నుండి ర్యాలీతో మృతురాలు ఏకు శ్రీవాణి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి తదుపరి శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపసభను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్వేరోస్ నాయకులు, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్తంభంపెల్లి హై లెవెల్ వంతెన పూర్తి చేయండి

### ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం: అక్కెనపల్లి కరుణాకర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 7 :మండలం స్తంభంపల్లి గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కెనపెల్లి కరుణాకర్ మాట్లాడుతూ ప్రజావాణిలో చాలాసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్తంభంపల్లి గ్రామానికి సంబంధించిన హై లెవెల్ వంతెన యొక్క పనులు పూర్తి కాకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని. అదేవిధంగా వర్షాకాలం మొదలవుతే ప్రయాణికులకు, రైతులకు, నిత్యం స్కూలుకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు, కూలీ నాలి పని చేసుకునేటువంటి ప్రజలకు చిన్నపాటి వర్షం పడడంతోనే ప్రవాహం ఉధృతమై కల్వర్టు దాటడానికి తీవ్ర ఇబ్బంది అవుతుందని చాలాసార్లు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చామని, చివరికి గ్రామ ప్రజలు పాదయాత్ర, బైక్ ర్యాలీలు చేస్తూ నిరసన తెలిపినప్పటికీ. అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ చర్య తీసుకుని హై లెవెల్ వంతెన పనులు పూర్తి చేసే విధంగా సహకరించగలరని కలెక్టర్కు వినతి పత్రం రూపకంగా వీలైనంత తొందరగా ఈ సమస్యకు పరిష్కారం చూపెట్టాలని స్థంభంపల్లి గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు కోరుకోవడంతో కలెక్టర్ వెంటనే సంబంధిత పి ఆర్ ఈ ఈ డిపార్ట్మెంట్ పిలిపించి పనులు పూర్తి అయ్యేలా ఆదేశించారు.

# సామాజిక న్యాయ ఉద్యమానికి ప్రాణంగా నిలిచిన మందకృష్ణ

## మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, వాయిస్ టుడే: తెలంగాణలో సామాజిక న్యాయ ఉద్యమానికి ప్రాణంగా నిలిచిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం శాయంపేట కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా నిలబడి దేశవ్యాప్తంగా చైతన్యాన్ని నింపిన ప్రజానాయకుడు మందకృష్ణ అని తెలిపారు. వారి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎందరికో ఆదర్శంగా మారిందని.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ఆత్మను కలిగి ప్రతీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పాలన సాగిస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ లక్ష్యాలను నెరవేర్చే దిశగా మన ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఎమ్మెల్యే నాయిని అన్నారు. మన ప్రాంత బిడ్డ అట్టడుగు స్థాయి నుంచి ఈరోజు దేశ నలుమూల గర్వించే స్థాయికి ఎదిగి జాతి అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని తెలిపారు. మందకృష్ణ మాదిగ నేను ఎప్పుడు కలిసిన ప్రాంతా అభివృద్ధి కోసం నాతో చర్చించే వారని.. పుట్టిన గడ్డ గురించి నిత్య అభివృద్ధి కోరుకునే వ్యక్తి మందకృష్ణ అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలాయజేశారు. ఈ జన్మదిన వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు స్థానిక డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు కనుకుంట్ల కృష్ణ, మామిండ్ల సురేష్, యాదగిరి,పిండి రమేష్, వేల్పుల మల్లయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ ను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలి

### మండలానికో సేవాలాల్ భవన ఏర్పాటుకు కృషి

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు, జులై 7 వాయిస్ టుడే : బంజారా జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మండలంలోని వెలికట్ట శివారు పెద్దమంగ్య తండాలో సోమవారం సంత్ సేవాలాల్ మహారాజ్, మేరామా యాడి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.గిరిజనుల్లోని సాధు గురువు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.స్థానికులతో కలిసి ఝాన్సీ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అడవి బిడ్డల ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం,సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడేందుకు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారని గుర్తు చేశారు.అందరూ సరైన మార్గంలో నడవాలని, మహిళలను గౌరవిస్తూ దురలవాట్లకు దూరంగా ఉండే జాతిని స్థాపించేందుకు పాటుపడిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు.గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.ఈ వేడుకలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి గిరిజనులపై ప్రేమ,అభిమానాన్ని చాటుకుంటుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో సేవాలాల్ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు.నీతి,నిజాయితీకి బంజారాలు తార్కాణమని, బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మంగళపల్లి రామచంద్రయ్య,పేరటి యాకూబ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మహిళ మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ రాంలాల్ నాయక్,జాటోత్ సంతోష్ నాయక్,జాటోత్ శీను నాయక్, జె.మొగిలి నాయక్, జె.లచ్చిరాం,జాటోత్ అమల, రాధిక, మాలోత్ శంకర్, కిషన్,నారాయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన సంజన

తొర్రూరు, జులై 7 వాయిస్ టుడే : తొర్రూర్ పట్టణంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద విద్యార్థిని టి సంజనకు ఇటీవల వెలువడిన బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం ఆనందదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలడుగుల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2024-25 పదవ తరగతిలో 578 మార్కులు సాధించి మండల స్థాయిలో నిలిచి బాసర త్రిబుల్ ఐటీ లో సీటుకి ఎంపిక ఇవ్వడం ఎంతో గర్వకారణమని, అదేవిధంగా ఇలాంటి ఎన్నో సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకి, గురువులకి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ దీకొండ యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియువిద్యార్థులు పాల్గొన్నారు.



## పనిగంటల పెంపు జీవోను విరమించుకోవాలి

### కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

తొర్రూరు, జులై 7 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని, ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు గాంధీ విగ్రహం నుండి బస్టాండ్ గెస్ట్ హౌస్ వరకు ఈ బైక్ ర్యాలీ ముగించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ స్ఫూర్తి భవన నిర్మాణ సంఘంల నాయకులు ఓమ బిక్షపతి, కొత్తపల్లి రవి, బొల్లం అశోక్ , ఆంజనేయులు మాట్లాడుతూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మిక వర్గం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేటతెల్లమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మేలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జులై 9 న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు శ్రీరాం పుల్లయ్య , జమ్ముల శ్రీను, బందు మహేందర్, సోమ నర్సయ్య,లక్ష్మణ్, రామస్వామి, మురళి ,కిరణ్ ,వెంకన్న ,సైదులు ,యాకయ్య, మల్లయ్య, వీరన్న, వెంకటేశ్వర్లు ,యాకయ్య ,వెంకటరెడ్డి ,సారయ్య నాగరాజు ,శ్యామ్, స్వామి , రామచంద్రు పాల్గొని ప్రసంగించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
మంగళవారం, 8 జూలై 2025



## జిహెచ్ఎంసి డిప్యూటీ డైరెక్టర్ నల్లగుండ్ల యాదగిరి రావును పరామర్శించిన , పుట్టం పురుషోత్తం

సూర్యాపేట ,జూలై 7(వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవలే మున్నూరు కాపు సోదరుడు యాదగిరి రావు మాతృమూర్తి అయిన నల్లగుంట్ల అమృతమ్మ పరమ పదించారు. ఈ సందర్భంగా సూర్యాపేట లోని వారి గృహం వెల్లి అమృతమ్మ ఫొటోకు నివాళులు అర్పించి, వారి కుమారుడైనటువంటి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావును పరామర్శించి, కుటుంబాన్ని ఓదార్చిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పెటేల్. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు పుట్ట కిషోర్ పటేల్, నియోజకవర్గం కోఆర్డినేటర్ దంతాల రామ్ బాబు అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఆవుల రామారావు, రాష్ట్ర కార్యదర్శి గాజుల మహేందర్ పటేల్ సూర్యాపేట మండల అధ్యక్షులు మనోహర్ పటేల్, చామల అశోక్ పటేల్, కాశెట్టి కుమార్ పటేల్, అల్పూరి ప్రదీప్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో ఇద్దరు అమ్మాయిలు అదృశ్యం



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జులై 7 జడ్చర్ల : ఒకే రోజు ఇద్దరు అమ్మాయిలు అదృశం అయిన ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. ఈ ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో కలకలం రేపుతుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బురెడ్డిపల్లి పరిధిలోని బృందావన కాలనీకి చెందిన దీవెన అనే యువతి అమెజాన్ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. విధులు నిర్వహిస్తుండగా ఆదివారం ఉదయం జడ్చర్ల న్యూ బస్టాండ్ లో షాద్ నగర్ బయలుదేరెందుకు గాను కుటుంబ సభ్యులు బస్సు ఎక్కించారు. తీరా చేరుకోవాల్సిన సమయానికి ఆ ప్రాంతానికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన యువతి ఆచూకీ తెలియకపోవడంతో జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మరో యువతి జడ్చర్లలోని గౌరీ శంకర్ కాలానికి చెందిన వనజ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. యువతి కుటుంబ సభ్యులు కూలి పని నిమిత్తం వెళ్లి ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఇంటికి చేరుకున్నారు. తీరా చూడగా ఇంట్లో తమ బిడ్డ వనజ కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల వారితో పాటు బంధుమిత్రులను కుటుంబ సభ్యులు సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. జడ్చర్ల పట్టణంలో ఇద్దరు అమ్మాయిలు వేరు వేరు ప్రాంతాల నుంచి ఒకే రోజు మిస్సింగ్ కావడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ కమలాకర్ తెలిపారు



## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి! కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-07 వాయిస్ టుడే: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ ఎనిమిది వందల మూడు ఏ లో పదకొండు గుంటల భూమి, సర్వే నెంబర్ ఎనిమిది వందల పదిహేను ఏ, లో మూడు గుంటల భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



## రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ నరేందర్

హుజూర్నగర్ జులై 07( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ వ్యవసాయ కార్యాలయం లో సోమవారం రైతులకు సబ్సిడీ విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ చేతులమీదుగా రైతులకు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సిడీ పై ఎరువులు విత్తనాలు రుణాలు అందిస్తుందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రవి నాయక్ , వ్యవసాయ శాఖ అధికారులు ప్రియతమ్ కుమార్, రమ్య, పర్వీన్ రైతులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గం క్రీడా రంగాల్లో అగ్రగామిగా నిలబెడతా: మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ మినీ స్టేడియాన్ని సందర్శించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**



వాయిస్ టుడే ప్రతినిధి జులై 8 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మినీ ఇండోర్ స్టేడియంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి పర్యవేక్షించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆటలు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా ఉండాలని ఆటల ద్వారా మానసిక ఉల్లాసం పొందుతామని మరియు స్కూలు కాలేజీలు విద్యాసంస్థల్లో ఆటలను ఒక విద్యా లాగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పిల్లలతో కబడ్డీ ఆడి యువకుల్లో, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపిన అలరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, సాట్ ఎండి సోనీ బాల దేవి హుస్నాబాద్ యువకుల్లో క్రీడా స్ఫూర్తిని నింపిన మంత్రులు వన మహోత్సవం సందర్భంగా మినీ స్టేడియం గ్రౌండ్ లో మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి, సాట్ ఎండి సోనీ బాల దేవి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ఇతర అధికారులు , ముఖ్య నేతలు

మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో స్టేడియం అభివృద్ధికి క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి ,సాట్ చైర్మన్ శివసేన రెడ్డి ఇక్కడకి వచ్చారు. హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతం క్రీడల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. గ్రామాల్లో ఈత కి వెళ్ళి చెరువుల్లో చనిపోతున్న దృశ్య హుస్నాబాద్ లో విద్యార్థులు ఈత కొలను కావాలి అనగానే వారు మానవత్వంతో వారు స్విమ్మింగ్ పూల్ మంజూరు చేస్తామని చెప్పారు.. ఫుట్ బాల్ గ్రౌండ్ కూడా మంజూరు చేస్తామని చెప్పారు..

**వారికి హృదయపూర్వక ధన్యవాదాలు**

క్రికెట్ గ్రౌండ్ కి స్థలం కేటాయించగానే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయి ఆమోదం తెలుపుతామని చెప్పారు. హుస్నాబాద్ ప్రాంత క్రీడాకారులను ,క్రీడా ప్రేమికులను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను తల్లిదండ్రులను కోరుతున్న ..ప్రభుత్వం తెచ్చిన స్పోర్ట్స్ పాలసీ ,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ను ఉపయించుకోవాలి. ఇప్పటికే కబడ్డీ క్రీడల్లో హుస్నాబాద్ కి దేశంలోనే మంచి పేరు తెచ్చారు. అలాగే అన్ని క్రీడల్లో హుస్నాబాద్ కి దేశంలోనే మంచి పేరు తేవాలని ఆకాంక్షిస్తున్న..

హుస్నాబాద్ ప్రాంతం క్రీడా రంగంలో ముందుంటుంది. హుస్నాబాద్ నుండి కబడ్డీ లో జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారు. కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ పదవ తరగతి వరకు ఉంటే మేము అడగగానే ఇంటర్మీడియట్ వరకు పెంచారు. మా నియోజకవర్గంలో కబడ్డీ ముందుంటుంది. ప్రతి గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఆటల్లో హుస్నాబాద్ ప్రైజ్ గెలవాలనీ ఆకాంక్షిస్తున్న..

ప్రతి పోటీలు హుస్నాబాద్ లో జరిగేలా కృషి చేస్తున్నాం
ఎడ్యుకేషన్ లో ఆటల్లో, హుస్నాబాద్ ముందుండాలి
అవార్డులు మనమే పొందాలి

ఈ ప్రాంత ప్రజలు మా బిడ్డ అనే విధంగా అందరూ కష్టపడాలి. క్రీడా అభివృద్ధికి స్టేడియాల అభివృద్ధికి మీరు సహకరించాలనీ కోరుతున్న



## జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మహోద్యమంగా చేయాలి**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 7బీ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి జగన్ అధ్యక్షతన సిఐటియు ఆఫీసులో జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ అతి తక్కువ సీట్లతో మూడోసారి అధికారులకు వచ్చిన మోడీ ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాలరాస్తూ భారతదేశాన్ని అంబానీలకు అప్పజెప్పే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులకు ప్రమాదంగా ఉన్నటువంటి ఈ యొక్క లేబర్ కోడ్లను తీసుకువచ్చి తిరిగి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాది పరిశ్రమలు మూతబడి లక్షలాది కార్మికులు నడిరోడ్డున పడ్డారని, సంఘం పెట్టుకునే హక్కు ,సమ్మె చేసే హక్కు లేకుండా రానున్న కాలంలో కార్మికులను ఉక్కుపాదంతో మోపే చట్టాలను తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్యక్రమం మోడీ చేస్తున్నాడని అమరుల త్యాగంతో ఏర్పడినటువంటి సిఐటియు పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకున్నామని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు యావత్ కార్మిక వర్గం మోదీ ప్రభుత్వం అలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక రైతన్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు వీర్ల రమేష్ ,సిఐటియు నాయకులు చింతాల శ్రీనివాసరావు సిఐటియు మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మూడు కాంతారావు జి ఎం పి ఎస్ నాయకులు కాట్రాల తిరుపతి రావు ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమల భాస్కర రావు గ్రామపంచాయతీ కార్మికులు దుర్గా శివ, ఈర్ల సత్యం, తూర్పాక వీరయ్య, సిరిగిరి భాస్కర్, జంపుల వెంకటేశ్వర్లు ,సీతారాములు, రాధా లింగం శ్రీనివాసరావు, నరసింహారావు ,బాలు , జై రామ్, శంకర్, భద్రరావు, అనిల్, హనుమంతు, గోసుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ సి ఎం స్కూల్ పేద విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి

హుజూర్ నగర్ జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్ సి ఎం స్కూల్ పేద విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారు మాజీ గ్రామ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి.. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి దంపతులు స్థానిక ఆర్సిఎం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 20 సైకిళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు.

గ్రామంలోని ఆర్సిఎం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పాఠశాలకు రావడానికి దూర ప్రాంతం నుండి నడిచి రావడం చూసిన కొండారెడ్డి దంపతులు విద్యార్థులు పడుతున్న ఇబ్బందిని గుర్తించి వారికి ఈ సైకిళ్లను ఆర్ సి ఎం చర్చి పాదర్ అల్లం బాలరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఉషా మరియు మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి చేతుల మీదుగా అందించారు. పుట్టిన ఊరిపై మమకారంతో కొండారెడ్డి తండ్రి వెంకటరెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేసేవారు వారి యొక్క ఆదర్శాలను పునికిపుచ్చుకొన్న కొండారెడ్డి గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తండ్రి వెంకట్ రెడ్డి పేరు మీద గ్రామంలో జబ్బు పడిన ప్రజలందరికీ అనతి కాలంలో వైద్య సేవలు అందేందుకు ఉచిత అంబులెన్స్ మరియు గ్రామ ప్రజలు దాహార్తి తీర్చడానికి వాటర్ ట్యాంకర్లు అందుబాటులో ఉంచారు. గత కరోనాకాలంలో ఎందరో నిరాశ్రయులకు వృద్ధులకు కరోనా బారిన పడిన వారికి ఉచితంగా అన్నదానం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. పుట్టిన గ్రామం కోసం ఏదో ఒక మంచి కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో తన తండ్రి వెంకట్ రెడ్డి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో గ్రామ ప్రజలు పెద్దలు వారిని అభినందిస్తున్నారు. గతంలో కూడా ఇదే గ్రామంలో మిట్టగూడెం గవర్నమెంట్ స్కూల్ లో 10సైకిల్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సారెడ్డి భాస్కరరెడ్డి,రెక్కల శంభిరెడ్డి,కుందురు కోటిరెడ్డి,సాముల హరిలీల,నందిరెడ్డి సైదిరెడ్డి,నాగిరెడ్డి జోజిరెడ్డి,కుందూరు శ్రీనివాస రెడ్డి,ఓబుల్రెడ్డి,కర్నాటి శ్రీనివాస రెడ్డి,పెద్దారపు శంఖర్,చడపంపు వెంకటేశ్వర్లు,వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 7: "వనమహోత్సవం" కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి మంత్రి నాగేశ్వర రావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా అధికారి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రాపురం బీట్, చాతకొండ సెక్షన్, కొత్తగూడెం రేంజ్ %ది% డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల 110 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగినది.అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన "వనమహోత్సవం" కార్యక్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా వుందిఅని, అటవీ అధికారులు పచ్చదనం పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



హుజూర్ నగర్ జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఎమ్మార్పీఎస్.టి. మేడి పాపన్న నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి జీవితాలు ఉద్యమం కోసం ప్రాణ త్యాగాలకైనా సిద్ధపడ్డారని వారి ఆశయాలను స్మరించుకుంటూ, వారి త్యాగాలను కొనియాడినారు. ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణకు సానుకూలంగా స్పందించి షమీమ్ అక్తర్ కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని నియమించగా వారు న్యాయబద్ధంగా విచారణ చేసి రిజర్వేషన్ ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కినదని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్.టి పట్టణ అధ్యక్షులు రెడపంగు రాము ఆధ్వర్యంలో మాదిగ కులవృత్తి అయిన చెప్పులు కుట్టే వారిని శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్.టి. నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపంగా కాటమయ్య మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దె వెంకటేశ్వర్లు , జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు జిల్లా ఉపాధ్యక్షులు కస్తాల రవీంద్ర నాయకులు యడవెల్లి వీరబాబు , పాముల నారాయణ చింతిర్యాల నాగేంద్రబాబు , చింతిర్యాల వీరస్వామి ,పాల్గొన్నారు.

## సర్వారం గ్రామంలో ఘనంగా పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్ జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం సోమవారం రోజు హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఘనంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు, సర్వారం ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో పద్మ శ్రీ: మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవాడం జరిగింది... తదనంతరం మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బరిగెల సతీష్ ఆధ్వర్యంలో. సర్వారం గ్రామంలో గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్లేట్స్ విద్యార్థులకు అందించిన సర్వారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బరిగెల సతీష్.

ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు భీమపంగు రవీంద్ర. ప్రధాన కార్యదర్శిబరిగెల మట్టపల్లి. ఉపాధ్యక్షులు మాతంగి స్వామి దాస్ ఉపాధ్యక్షులు భీమ పంగు జీవన్ కుమార్. సహాయ కార్యదర్శి బరిగెల పాపారావు సహాయ కార్యదర్శి నందిగామ ప్రవీణ్. కోశాధికారి భీమపంగు కిషోర్. కోఆర్డినేటర్ బరిగెల అజయ్. ఆర్గనైజర్ భీమపంగు నరసింహ. సోషల్ మీడియా .గోపాల దాస్ రాజేష్. తదితరులు పాల్గొన్నారు...